తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

RNI . TELTEL / 2022 / 83463

హైదరాబాద్

బుధవారం

31 జూలై 2024

సంపుటి : 02

సంచిక : 56

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం



### కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధింపు

న్యూఢిల్లీ,

పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం అమలు చేయకపోవడపై కేంద్రంపై సీరియస్ అయ్యింది. భారత సైన్యంలో రీటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్‌లకు చెల్లించే కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

-మిగతా 2 లో

## రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం




- తెలంగాణ రైతులకు తీపి కబురు
- రెండో విడత రుణమాఫీ ప్రారంభం
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్
- అర్హులకు లక్షన్నర రుణమాఫీ కింద నిధులు విడుదల
- 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల

తరంగాలు, హైదరాబాద్,

తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ.లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి

-మిగతా 2 లో




## బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు లేకుంటే విస్మరించినట్లు కాదు

- కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఇలాగే ప్రస్తావించారు
- అయినంత మాత్రాన విస్మరించినట్లు కాదు
- నిర్మలాసీతారామన్

తరంగాలు, న్యూఢిల్లీ,

బడ్జెట్ ప్రసంగంలో 26 రాష్ట్రాల ఊసే లేదని, అంత మాత్రాన ఆ రాష్ట్రాలకు కేటాయింపులు జరపనట్లు కాదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. బడ్జెట్ పై జరిగిన చర్చకు లోక్‌సభలో మంగళవారం ఆమె సమాధానమిచ్చారు. రెండు రాష్ట్రాలకే అధిక కేటాయింపులు చేశామనడం సరికాదన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పారు. గతంలో యూపీఏ పాలనలో రాష్ట్రాకు కేటాయింపుల లెక్కలు వెల్లడించారు. వరుసగా మూడోసారి ఎన్డీయేకు అధికారం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలని, ప్రధాని మోదీపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచి అధికారం ఇచ్చారన్నారు. 2024-25

-మిగతా 2 లో




## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్

### హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ బి లోకూర్ నియామకం

హైదరాబాద్, తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త చైర్మన్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఇంతకు ముందు కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచనలతో ఆయన రాజీనామా చేశారు.

-మిగతా 2 లో



## తిరిగి సొంతగూటికి గద్వాల ఎమ్మెల్యే

### అదేబాటలో తెల్లం వెంకట్రావ్ ఉన్నట్లు ప్రచారం

హైదరాబాద్,

తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సహజంగానే విపక్ష పార్టీ నుంచి అధికార పార్టీలోకి ఎమ్మెల్యేలు, ఎంపీలు జంప్ అవుతుంటారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత

-మిగతా 2 లో



## ఇదే సభలో కులగణన బిల్లు ఆమోదిస్తాం

### అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలపై రాహుల్ సవాల్


### ఠాకూర్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందన

తరంగాలు,-న్యూఢిల్లీ,

ఇదే సభలో కులగణన బిల్లును ఆమోదించి చూపుతామని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం ప్రకటించారు. లోక్ సభలో బిజెపి ఎంపీ అనురాగ్ ఠాకుర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. తనను అవమానించారని మండిపడ్డారు. అనురాగ్ ఠాకుర్ 'ఎవరికైతే తమ కులం కూడా తెలియదో వారు కుల గణన గురించి మాట్లాడుతున్నారని అన్నారు. దీనిపై రాహుల్ గాంధీ స్పందిస్తూ ఎవరైతే ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వారికి సంబంధించిన సమస్యలు లేవనెత్తుతారో వారిని

-మిగతా 2 లో

## బిఆర్ఎస్ కొత్త డ్రామాలకు తెర






- ఎమ్మెల్యేల యూటర్న్ అంటూ ప్రచారం
- అలాంటిదేమీ లేదు..మరికొందరు చేరుతారు
- మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డిల ధీమా
- బిఆర్ఎస్ డ్రామాలను నమ్మరన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

తరంగాలు,హైదరాబాద్,

ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని.. అదంతా గులాబీ నేతలు చేసుకుంటున్నా ప్రచారమేనని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంటకటరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఇదంతా బిఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలని అన్నారు. తమ ఎమ్మెల్యేలు జారి పోవడంతో కొత్త డ్రామాలకు తెరలేపారని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి తేల్చిచెప్పారు. మంగళవారం నాడు అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. పాత పరిచయం కాబట్టి కలసి ఉంటారని అన్నారు. తమ దగ్గరకి వచ్చిన నేతలు ఎవరు ఇబ్బంది కలగకుండా ఉంటారని చెప్పారు. తమ దగ్గర ప్రేమ రాజకీయాలు ఉంటాయని అన్నారు. ఎవరు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు..తిరిగి



-మిగతా 2 లో



## జార్ఖండ్‌లో పట్టాలు తప్పిన హౌరా

### ఇద్దరు ప్రయాణికుల దుర్మరణం

రాంచీ,

జార్ఖండ్‌లోని సెరైకెలా-ఖారవాన్ జిల్లాలో మంగళవారం తెలవారుజామున హౌరా-ముంబై మెయిల్‌కు చెందిన 18 బోగీలు పట్టాలు తప్పడంతో ఇద్దరు ప్రయాణికులు మరణించగా మరో 20 మంది గాయపడ్డారు. ఆగ్నేయ రైల్వేలోని చక్రధర్‌పూర్ డివిజన్ పరిధిలోకి వచ్చే బారాబంబూ సమీపంలో తెల్లవారుజామున 3.45

-మిగతా 2 లో

# రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం

(మొదటి తరువాయి)
చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.98కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు... రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంతోషంగా ఉండాలని 6మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని.. గత ప్రభుత్వం 60నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తిచేయలేకపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారని.. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం.. నిధులు సేకరించామని తెలిపారు నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని.. ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు. నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని.. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిందని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని.. సోనియమ్మ నేతృత్వంలో ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది



కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని.. అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని.. గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడచెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన ఆంశాలతో ఆకర్షణీయం గా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం.' అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు. గత ప్రభుత్వంలో పూర్తిగా మూలనపడ్డ పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి... ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. ఒకే పంటకాలంలో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఆయిల్‌పామ్ సరఫరాలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ' రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం.

# బిఆర్ఎస్ కొత్త డ్రామాలకు తెర

(మొదటి తరువాయి)
సొంతగూటికి చేరుతున్నారని వస్తున్న వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. చాంబర్ కు వెళ్లినంత మాత్రానా పార్టీలో చేరినట్లా అని ప్రశ్నించారు. కేటీఆర్ కూడా నా చైర్ దగ్గరకు వచ్చి మాట్లాడారా?. ఆయన కాంగ్రెస్ లో చేరినట్లేనా అని అన్నారు. బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అలాగే కలిసి ఉంటాడు.. ఆయన ఎక్కడికి వెళ్లడు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గట్టిగా చెప్పారు. జగదీష్ రెడ్డి నేను అన్న మాటలకు ఒప్పుకున్నారు.. సీఎంరేవంత్ రెడ్డి ఫారిన్ వెళ్లే నేను ఉన్నాగా చూసుకోవడానికి .. బీఆర్ ఎస్ నేతలకు నేను చాలు అని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో ప్రధానిని కలుస్తా.. రాష్ట్ర రహదారుల కోసం నిధులు అడుగుతా అన్నారు. బీఆర్ ఎస్ ఎత్తేసిన అన్ని వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ఇస్తామన్నారు. ఉప్పల్- నారపల్లి ఫ్లై ఓవర్ కు త్వరలోనే రీ టెండర్ పిలుస్తామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మత్తు పనులు చేపడతామన్నారు. ఎస్ ఎల్ బీసీ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత చాలా కీలకమైనది.. కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడే ఆ పార్టీపై ఆశలు వదులుకున్నారు. కేసీఆర్ కు ప్రజలమీద ప్రేమ లేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ముగ్గురు కలిసి రేవంత్ రెడ్డిని ఓడించలేకపోయారు అని అన్నారు. ఎమ్మెల్యేలు ఎవరు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌కు అక్కడి స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ కావాలనే లీక్‌లు ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన అందరూ ఎమ్మెల్యేలు పార్టీలోనే ఉంటారని.. బీఆర్ఎస్ నుంచి ఇంకా ఎమ్మెల్యేలు వస్తారని ఆది శ్రీనివాస్ తేల్చిచెప్పారు. తాను కచ్చితంగా మంత్రిని అవుతానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ శాఖకు మంత్రి అవుతాననేది మాత్రం చెప్పలేనని అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేను తానని గుర్తుచేశారు. తనకు మంత్రి పదవి రాకుండా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మంగళవారం నాడు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్ర జనాభాలో 40శాతం జనాభా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నారని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించినట్లేనని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ పార్టీలో బి తొలగించి తిరిగి టి పెట్టే దమ్ముందా అని మాజీ మంత్రి కేటీఆర్‌కు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. డిఎంకె, టిఎంసి లాంటి పార్టీలకు ఒక ఫిలాసఫీ ఉందని బీఆర్ఎస్‌కి ఏ ఫిలాసిఫీ ఉందని ప్రశ్నించారు. అధికారం ఉన్నపుడే బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను ఏం చేయలేకపోయిందని.. ఇప్పుడేం చేస్తారని అన్నారు.గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డికి ఓపిక లేదని.. నియోజకవర్గంలో ఆయన చెప్పినట్లు పార్టీ యావత్ ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన మనుషులకు అవకాశాలు ఉండాలి అని అడిగారని.. దానికీ కుడా సరే అన్నామని చెప్పారు. జిల్లాలో బీసీ మహిళా అయిన జెడ్పీ చైర్మన్‌ను ఎక్కడికి రావొద్దన్నారని.. ఆమెను అధికార కార్యక్రమాలకు పిలవద్దు అన్నారని ఇది సాధ్యం కాదని తేల్చి చెప్పామని అన్నారు. మంగళవారం నాడు శ్రీనివాస్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి పార్టీలో అధికారులపై గ్రిప్ సంపాదించుకోవాలన్నారు. రాష్ట్రంలో పథకాలు అమలు కావడం లేదన్నారని.. అన్నీ చేసి చూపిస్తున్నామని తెలిపారు.

# ఇదే సభలో కులగణన బిల్లు ఆమోదిస్తాం

(మొదటి తరువాయి)
కించపరుస్తున్నారని అన్నారు. కులం తెలియని వారు కూడా కుల గణన గురించి మాట్లాడుతున్నారు. ఈ సభలోనే మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రిజర్వేషన్‌ను వ్యతిరేకించారని నేను స్పీకర్‌కు గుర్తు చేయాలనుకుంటున్నాను అని బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ సభలో అన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని దేశానికి హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ తన వాగ్దానాన్ని పునరుద్ఘాటించారు. మీరు ఎంత కావాలనుకుంటే అంతగా నన్ను అవమానించవచ్చు, కానీ మేము పార్లమెంటులో కుల గణనను పాస్ చేస్తామని రాహుల్ గాంధీ అన్నారు. తర్వాత ఠాకూర్ తన వ్యాఖ్యల్లో ఎవరి పేరును ప్రస్తావించలేదని చెప్పారు. కులం గురించి తెలియని వ్యక్తి కుల గణన గురించి మాట్లాడుతున్నారని నేను అన్నాను, కానీ నేను ఎవరి పేరు ప్రస్తావించలేదని అనురాగ్ ఠాకుర్ తెలిపారు. కానీ తర్వాత రాహుల్ గాంధీ , ఠాకూర్ తనను దుర్భాషలాడారని, అవమానించారని ఆరోపించారు. అయితే ఆయన నుంచి తాను క్షమాపణలు కోరుకోవడం లేదన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన హామీల్లో కుల గణన ఒకటి. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ దీనిని భారతదేశం యొక్క ఎక్స్-రే అని పిలిచారు. దేశంలో ఎంత మంది వెనుకబడినవారు, దళితులు, గిరిజనులు ఉన్నారో ఎవరికీ తెలియదా? జనాభాలో అత్యధికంగా ఉన్న వారికి వారి సంఖ్య తెలియదు. బిజెపి ప్రభుత్వానికి కులాల డేటా అక్కర్లేదు. కానీ వివిధ కుల సమూహాల జనాభాను నిర్ధారించడానికి మేము భారతదేశం యొక్క ఎక్స్-రేను పొందుతాము. కుల గణన పూర్తయితే దేశం మారిపోతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు. కాగా కుల ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని బిజెపి ఆరోపించింది.

# తిరిగి సొంతగూటికి గద్వాల ఎమ్మెల్యే

(మొదటి తరువాయి)
నుంచి ఇప్పటి వరకూ అలాగే జరిగింది. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ ఇప్పటివరకు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. అవును.. బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలంతా ఇప్పుడు మళ్లీ సొంతగూటి వైపు చూస్తున్నారట. ఇప్పటికే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి.. కాంగ్రెస్ వొద్దు బీఆర్ఎస్‌లోనే ఉంటానంటూ రిటర్న్ అయ్యారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. ఇప్పుడు మనసు మార్చుకుని సొంత పార్టీలోకి వచ్చేశారు. మంగళవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన ఆయన.. తాను మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. అయితే, కృష్ణమోహన్ ఘర్‌వాపసీతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగలగా.. బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు పార్టీని వీడి వెళ్లిన మిగతా ఎమ్మెల్యేలను సైతం తిరిగి రిప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సైతం మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇవాళ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని తెల్లం వెంకట్రావ్ కలిశారు. అనంతరం కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఇవాళో రేపో ఆయన కూడా బీఆర్ఎస్‌లోకి పునరాగమనం చేస్తారని గట్టి ప్రచారమే నడుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాల్లో మాత్రమే గెలుపొంది.. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయింది. దీంతో ఆ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు వరుసగా బీఆర్ఎస్‌ను వీడటం మొదలుపెట్టారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దాదాపు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరే కాదు.. ఇంకో పది మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారని, బీఆర్ఎస్‌కు విపక్ష హోదా ఉండని కాంగ్రెస్ నేతలు గట్టి ప్రకటనలే చేశారు.

# పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం

(మొదటి తరువాయి)
వన్‌ర్యాంక్ వన్ పెన్షన్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ పక్రియలో ఏళ్ల తరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సుప్రీం కోర్టు నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. పెన్షన్ విషయంలో దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ పక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఏళ్లతరబడి ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

# బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు లేకుంటే విస్మరించినట్లు కాదు

(మొదటి తరువాయి)
ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడైన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను బడ్జెట్లో కేంద్రం విస్మరించిందనే ఆరోపణలపై నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదంటే ఆ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని అర్థం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఏ రంగానికీ ప్రస్తుత బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు లేవని చెప్పారు. కొవిడ్ అనంతరం మన ఎకానమీ వేగంగా ఎదుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రా,కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల పేర్లను ప్రస్తావిస్తూ , ఆయా రాష్ట్రాల కొనసాగుతున్న పనులు, కేటాయింపులను ఉదాహరించారు.

# తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్

(మొదటి తరువాయి)
ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు... యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఛైర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని నియమించారు. విచారణ జరుగుతున్న సమయంలో.. కమిషన్ ఏర్పాటు, దాని ఛైర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది. అదే సమయంలో విచారణ కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను సైతం కొట్టేయాలన్న కేసీఆర్ వినతిని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కమిషన్ ఛైర్మన్ పదవి నుంచి వైదొలగుతున్నట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తన రాజీనామా లేఖను న్యాయవాది ద్వారా సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను నియమిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నూతన్ ఛైర్మన్‌ను నియమించింది.

# జార్ఖండ్‌లో పట్టాలు తప్పిన హౌరా

(మొదటి తరువాయి)
గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. జంషెడ్‌పూర్‌కు 80 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది. సమీపంలోనే మరో గూడ్సు రైలు కూడా పట్టాలు తప్పిందని, అయితే ఈ రెండు ప్రమాదాలు ఒకేసారి జరిగిందీ లేనిదీ తెలియరాలేదని ఆగ్నేయ రైల్వే అధికార ప్రతినిధి ఓం ప్రకాష్ చరణ్ విలేకరులకు తెలిపారు. హౌరా-ముంబై మెయిల్ ప్రమాదంపై దర్యాప్తునకు రైల్వే ఆదేశించినట్లు ఆయన చెప్పారు. బారాబంబూ సమీపంలో హౌరా-ముంబై మెయిల్‌కు చెందిన 18 బోగీలు పట్టాలు తప్పడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారని, మరో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారని పశ్చిమ సింగ్‌భం డిప్యుటీ కమిషనర్ కుల్దీప్ చౌదరి ప్రమాద స్థలి వద్ద విలేకరులకు తెలిపారు. హౌరా-ముంబై మెయిల్ ఆగి ఉన్న గూడ్సు రైలును ఢీకొందని ఆయన వెల్లడించారు. క్షతగాత్రులకు బారాబంబూలో ప్రాథమిక చికిత్స అందచేసి మెరుగైన చికిత్స కోసం చక్రధర్‌పూర్‌కు తరలించినట్లు రైల్వే అధికారి ఒకరు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను రైల్వే శాఖ ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ. 1 లక్ష చొప్పున పరిహారాన్ని ప్రకటించినట్లు చక్రధర్‌పూర్ సీనియర్ డిసిఎం తెలిపారు. సహాయక చర్యలు పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

# సీఎం రెండవ విడత రుణమాఫీ నిధుల విడుదలపై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన కలెక్టర్

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జడంగే**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రైతుల మేలు కోసం ప్రత్యేకంగా రుణమాఫీ పథకం తెచ్చిందని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు. మంగళవారం నాడు రైతు రుణ మాఫీ రెండవ విడుత నిధుల విడుదల కార్యక్రమం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ, కోఆపరేటివ్, బ్యాంకర్ల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభా ప్రాంగణం నుండి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రెండవ విడుత ఋణ మాఫీ నిధుల విడుదల ప్రకటన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం జిరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ. రెండవ విడుత రైతు రుణ మాఫీ నిధుల విడుదల పట్ల రైతులందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని అన్నారు. మంగళవారం రోజు జిల్లాలో 17 రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతులు ముఖ్యమంత్రి సందేశాన్ని చూశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతుల మేలు కోసం రైతు రుణ మాఫీ పథకం తెచ్చిందని, తేదీ.12-12-2018 నుండి తేది.09-12-2023 వరకు రైతుల రుణాలకు సంబంధించి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 18 న మొదటి రుణ మాఫీ క్రింద ఒక లక్ష రూపాయల వరకు జిల్లాలో 36,483 మంది రైతులకు 199 కోట్ల 87 లక్షలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రెండవ విడుత రైతు రుణ మాఫీ క్రింద ఈరోజు జిల్లాలో 16,143 మంది రైతు కుటుంబాలకు 165 కోట్ల, 87 లక్షల 29 వేల 511 రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు సకాలంలో రుణం అందిస్తే విత్తనాలు, పెట్టుబడికి ఉపయోగం అవుతుందని, రైతులకు రుణం భారంగా మారినందున రుణ మాఫీ చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు రుణమాఫీపై ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి 08685- 293312 టోల్ ఫ్రీ నెంబరులో సంప్రదించాలని, ప్రతి క్లస్టర్ రైతు వేదికలలో రైతులు తమ ఆధార్ వివరాలతో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదిస్తే వారు అన్ని విషయాలపై కావలసిన చర్యలు తీసుకుంటారని సూచించారు. బ్యాంకర్లు రుణమాఫీ ప్రక్రియలో కీలకపాత్ర పోషించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణ మాఫీని రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని, రెన్యువల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు శీశైలం, మంగమ్మ, మల్లేశం, శ్రీహరి, సావిత్రి తమకు రుణమాఫీ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తిరిగి వ్యవసాయానికి పెట్టుబడిగా వాడతామని తెలిపారు. చివరగా రైతులకు రుణ మాఫీ చెక్కులను జిల్లా కలెక్టరు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఏరువాక శాస్త్రవేత్త అనిల్ కుమార్, జిల్లా లీడ్ మేనేజరు శివరామకృష్ణ, జిల్లా సహకార అధికారి నాగమణి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు

**-గ్రామీణ సుశృత వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగానీ లక్ష్మయ్య గౌడ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని కూరేళ్ల గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు , అనుభవ గ్రామీణ వైద్యులు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు . ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక్కటే విన్నపం నిత్యం మేము గ్రామీణ ప్రాంతాల్లో పేద , ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల కుటుంబ సభ్యులకు అన్ని రోగాలకు మాములు జ్వరం నుంచి ఆపరేషన్ల వరకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రిలో కార్డు పనిచేసే విదంగా సుమారు 20 లక్షల రూపాయల వరకు వాడుకునే విదంగా ఆరోగ్యశ్రీ పథకంలో మమ్ములను చేర్చి ప్రత్యేక హెల్త్ కార్డులను ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , మంత్రులు దామోదర రాజనర్సింహని , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని , ఉత్తమ్ కుమార్ రెడ్డిని , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని విజ్ఞప్తి చేశారు .

# అసెంబ్లీ ముట్టడికి వెళ్ళకుండా కార్మికుల ముందస్తు అరెస్టు









**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం రోజు హైదరాబాదులోని అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం), గుండాల, ఆలేరు, తుర్కపల్లి మండలాల్లో పనిచేస్తున్న వివిధ రంగాలలో పనిచేసే కార్మికులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసిన ఆయా మండలాల పోలీసులు.అరెస్టు అయిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, ఎంఈఓ ఆఫీసు కంప్యూటర్ ఆపరేటర్లు, ఆశకార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.ఉద్యోగులు అందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస జీతం26,000/-లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి






**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**-పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలి**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని.. వాటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధులపై కలెక్టర్ సత్య శారదా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నా రు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలని.. ఎకడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్‌బాల్స్ వేయాలని, దోమలు వ్యా ప్తి చెందకుండా ఫాగింగ్ చేయించాలన్నారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగీ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థల్లో కార్యక్రమాన్ని చేపట్టి, నిల్వ ఉన్న నీటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల అధికారులు, గ్రామస్థాయి స్పెషల్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి గ్రామాల్లో రోజువారీగా నిర్వహించే పనులను విధిగా చేయించాలని.. తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యంపై ప్రతిరోజూ నివేదికలు పం పించాలని డీపీవోకు కలెక్టర్ సూచించారు. అధికారులు గ్రామాల వారీగా సందర్శించాలన్నారు. స్వయం సహాయక మహిళ సంఘాల ద్వారా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు నివారణ చర్యలపై చైతన్యం కల్పించాలని డిఆర్డీఓ ను సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి కౌసల్యదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డిఎంహెచ్ ఓ డాక్టర్ వేంకట రమణ, డీఈఓ వాసంతి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి హైమావతి, జిల్లా గిరిజన సంక్షేమ, మైనారిటీ శాఖ అధికారి సౌజన్య, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్ప, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం పనులను పరిశీలించిన ఎంపీడీఓ





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని కొరటికల్, రహీంఖాన్ పేట, ఉప్పలపహాడ్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో మంగళవారం రోజు వన మహోత్సవ పనులను పరిశీలించి అక్కడ ఉన్న కూలీలకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ అన్నారు . ఈ సందర్భంగా నిరంజన్ వలీ మాట్లాడుతూ చెట్లు లేకపోతే భవిష్యత్తులో దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు .చెట్లు ఉంటే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న విషయాన్ని గ్రహిస్తే భవిష్యత్తు తరాలకు మనం మంచి చేసిన వాళ్లమవుతామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని కూలీలకు సూచించారు . చెట్లు లేకపోతే వర్షాలు పడక, పంటలు పండక చాలా దుర్భర పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందని వివరించారు. నాటిన ప్రతి మొక్కను తల్లితో సమానంగా కాపాడుకోవాలని అన్నారు . ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు .ఈకార్యక్రమంలో ఏపీఓ బొడిగె రమేష్ , టి ఏ లు దంతూరి శ్రీశైలం,జెమాండ్ల యాదిరెడ్డి , పంచాయితీ కార్యదర్శులు నరేందర్, శ్రీనివాస్, హరీష్, స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్ లు బి స్వామి, ఎ నర్సిరెడ్డి, ఎస్ రాధిక , లోడి సుమలత, కూలీలు యాదయ్య ,నరసయ్య తదితరులు ఉన్నారు .

# అంజమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన కొలుపుల హరినాథ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురం గ్రామంలో గ్రామ మత్స్యశాఖ సొసైటీ సభ్యులు ముదిరాజ్ సంఘం నాయకులు కాల్వల నరసయ్య భార్య కలువల అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందినది. వారి మృతదేహం వద్ద నివాళు లర్పించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ మరియు నియోజకవర్గ అధ్యక్షులు చామకూర నారాయణ ముదిరాజ్ మరియు సొసైటీ అధ్యక్షులు కల్వల సత్తయ్య ముదిరాజ్ మేడమైన నరేష్ ముదిరాజ్ కలవల నరసింహ ముదిరాజ్ యాట సత్తయ్య ముదిరాజ్ వేదమైన పరుశురాములు ముదిరాజ్ కాలుగు పరమేష్ ముదిరాజ్ యాట మధు ముదిరాజ్ కల్వల అంజయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా చెక్కు అందుకున్న మహిళ రైతు చెరుకు శోభ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ చెక్కును యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన మహిళ రైతు చెరుకు శోభ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 1,50,000/-ల రూపాయల చెక్కును అందుకున్నారు . ఈ సందర్భంగా చెరుకు శోభ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులకు , శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు . ఏకకాలంలో రెండు లక్షల రూపాయాల రుణమాఫీ ప్రకటించి రైతును రాజును చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి ఆత్మకూరు(ఎం) మండల రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు .

# ఇరుకుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మాజల గ్రామంలో ఇటీవల యాక్సిడెంట్ కు గురిఅయిన బిఆర్ఎస్ నాయకుడు బల కొంరయ్యా మరియు సీనియర్ నాయకుడు బలమల్లు తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య.

# మాట ఇచ్చినం మాట నిలబెట్టుకున్నాం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో ప్రెస్మీట్ నిర్వహించిన ఆలేరు తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్రంలో రైతుల మొఖంలో సంతోషాన్ని చూస్తున్నాం అని రైతుల ఇండ్లలో పండగలు చేసుకుంటున్నారని ఆలేరు మాజీ ఎంపీపీ అశోక్ అన్నారు. ఈ రోజు 1,50,000 రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులకు ఎమ్మెల్యేలందరికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పాక్షపాతి ప్రభుత్వంగా ముందుకు సాగుతూ రానున్న రోజుల్లో కూడా రైతులకు అండగా ఉంటామని ఆగస్టు 15 లోపు కూడా 2 లక్షల రుణమాఫీ కూడా చేసి తీరుతామని అన్నారు. అలాగే ఈరోజు అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరినందుకు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ .

# ప్రభుత్వ విప్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యని మర్యాద పూర్వకంగా కలసి వీఆర్ఏల సమస్యలు, పెండింగ్ జీతాల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి, వీఆర్ఏల జిల్లా అధ్యక్షులు దాసరి వీరన్న, కె మచ్చగిరి, పి కుమారు, డి పులేందర్ , తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత రైతు రుణ మాఫీ ప్రారంభోత్సవ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**-అనంతరం రైతులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండవ విడత 150000 రు. ల లోపు రుణ మాఫీ ప్రారంభోత్సవ వీడియో కాన్ఫరెన్స్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యక్రమంలో పాల్గొన్న మండల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల వ్యవసాయ అధికారులు . కార్యక్రమం అనంతరం రైతులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, నాయకులు కందడి అనంత రెడ్డి, ముద్దసాని సిద్దులు గౌడ్, తండ శ్రీశైలం గౌడ్, కట్టెకోల హన్మంతు గౌడ్, ఎగ్గిడి యాదగిరి,నాగం లక్ష్మా రెడ్డి, బత్తిని ఉప్పలయ్య గౌడ్, పోతగాని మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, ఎలగందుల శ్రీను,వ్యవసాయ అధికారులు సరిత, మనీషా,తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా పక్కడ్బందీ చర్యలు




**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..**
**-రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ ద్వార పరిష్కారానికి చర్యలు...**
**-12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ మాఫీ...**
**-సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా జరిగిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్, టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

లక్ష నుండి లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి , రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా పక్కడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, టెస్కాబ్ చైర్మన్. రవీందర్ రావు, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు.రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత లిజిల్లా కలెక్టర్ సత్య శారదా..మాట్లాడుతూ, రెండు విడదల లో కలిపి మన జిల్లాలో మొత్తం 36 వేల 561 మంది రైతులకు 255.58 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 22 వేల 51 మంది రైతులకు దాదాపు 113 కోట్ల రూపాయల మేర రుణాలు రైతుల ఖాతాల్లో జమచేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు.రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద వరంగల్ జిల్లాలో ఉన్న 14 వేల 510 మంది రైతులకు రూ.142 కోట్ల 58 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు.జిల్లాలోని 13 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండల ల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.టెస్కాబ్ చైర్మన్ మార్నిని రవీందర్రావు మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో రుణమాఫీ ఒక చారిత్రక ఘట్టమని అన్నారు. ఇప్పటికే లక్ష రూపాయల రుణం ఉన్నవారికి రుణమాఫీ జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబోయే కాలంలో తెలంగాణ రైతాంగానికి పంట బీమా, రైతు భరోసా అందించి రైతే రాజు అనేలా తెలంగాణ రైతాంగం గర్వంగా చెప్పుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, టెస్కాబ్ చైర్మన్, ఆదనవు కలెక్టర్ చేతుల మీదుగా రెండో విడత రైతు రుణ మాఫీ చెక్కు ను రైతులకు అందజేశారు.అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, జిల్లా ఉద్యనవనాల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, మండల అధికారులు,పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సి ఈ ఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు,ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకి కృతజ్ఞతలు తెలిపిన వ్యాయమ ఉపాధ్యాయులు




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న వ్యాయామ విద్యా ఉపాధ్యాయ మరియు పండిత అప్గ్రేడషన్ , ప్రమోషన్లు బదిలీల కొరకు అనునిత్యం కృషి చేసినటువంటి గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి, ప్రమోషన్, అప్గ్రేడషన్ మరియు బదిలీలు కల్పించినటువంటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి, మంత్రులకు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఏ పీడీ, పిఈటీల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయ లోకం సీఎంకి మంత్రి వర్గానికి , ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ భువనగిరి జూనియర్ కాలేజ్ మైదానంలో ఏర్పాటుచేసిన సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ యొక్కకార్యక్రమంలో ఉపాధ్యాయుల సమస్యలు సాధించడంలో మా ముఖ్యమంత్రి, మా మంత్రులకు,మా ప్రజా ప్రభుత్వం,ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్ రెడ్డికి,జీ హర్షవర్ధన్ రెడ్డికి అదేవిధంగా యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులకు ఎవ్వరికి కూడా నష్టం జరగకుండా చర్యలు తీసుకొని ఈ యొక్క బదిలీలు ప్రమోషన్ అప్ గ్రేడేషన్, ప్రక్రియ పూర్తి చేశారు. అదేవిధంగా , ప్రస్తుత జిల్లా విద్యా శాఖాధికారి ప్రశాంత్ రెడ్డి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అర్ధరాత్రి వరకు ఉండి ఉపాధ్యాయ అప్గ్రేడేషన్, ప్రమోషన్ బదిలీల కార్యక్రమాన్ని పూర్తి చేశారు. యాదాద్రి విద్యాశాఖకు ఉపాధ్యాయ లోకం వెయ్యి సహస్రాలు తెలియ జెస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాతి మల్లేశం గౌడ్, గడసంతల భాస్కర్, స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డు కీ వచ్చే రైతులకు ఇబ్బంది కలగకూడదు

**-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**



**తరంగాలు మిర్యాలగూడ** మిర్యాలగూడ మంగళవారం సంత సందర్భంగా అవంతిపురం మార్కెట్ యార్డు సందర్శించిన మిర్యలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మార్కెట్ యార్డ్ అంతా తిరిగి పరిశీలించారు అలాగె అక్కడి రైతులతో మాట్లాడి ఇక్కడి సదుపాయాలు మరియు అవసరాలు తెలుసుకున్నారు అనంతరం అధికారులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మార్కెట్ యార్డ్ పెద్దది కావున వారంలో రెండు సార్లు మంగళవారం మరియు శనివారం జరిగే సంతలు కూడా చాలా పెద్దవి అందుకే రైతులు, వ్యాపారులు పలు ప్రాంతాల నుంచి వస్తుంటారు.. కావున వారికి ఏలాంటి ఇబ్బంది లేకుండా వారికి త్రాగు నీరు లాంటి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు .

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# దివ్యాంగుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

**-దివ్యాంగుల డిమాండ్స్ ను అమలుపరచాలి**
**-ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రావుల వెంకట్ రెడ్డి**



**తరంగాలు/తొర్రూర్**
దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దివ్యాంగుల సేవా సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రావుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత్ సబర్వాల్ (ఐఏఎస్) పైన (హెచ్ ఆర్ సి) లో కేసు నమోదు చేయడం జరిగిందని దీనికి అనుకూలంగా దివ్యాంగుల సేవా సంఘం తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సేవా సంఘం రాష్ట్ర సలహాదారుడు సమ్మెట వేణుగోపాల్ (అడ్వకేట్) మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు గెలిచేసిన వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం కేసు నమోదు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి స్వరూప, రాజయ్య, మహాలక్ష్మి, రాధిక, సంధ్యారాణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**దివ్యాంగుల సేవ సంఘం డిమాండ్స్**
-రాష్ట్రంలో ఉచిత బస్సు మహిళలకు ఇచ్చిన విధంగా వికలాంగులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి.
-రాష్ట్రంలో వికలాంగులందరికీ బ్యాంకులో షురిటి లేకుండా 10 లక్షల లోనివ్వాలి.
-ప్రతి జిల్లాకు కమ్యూనిటీ హాల్ నిర్వహించాలి
-వికలాంగుల కార్పొరేషన్ లోని డైరెక్టర్ పోస్టులు నియమించాలి
-వికలాంగులందరికీ అంత్యోదయ కార్డులు ఇవ్వాలి
-వికలాంగులకు జీ. నెం. 56 ప్రకారం మూడు ఎకరాల భూమి ఇవ్వాలి
-రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్లో వికలాంగులకు 5% రిజర్వేషన్ ఇవ్వాలి.

# మను బాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన

**-కూసుమంచి మండల ఎంపీటీసీ మాదాసు ఉపేందర్**



**తరంగాలు /పాలేరు ఆర్సి :**
ఒలంపిక్స్ లో తొలి మెడల్ సాధించిన మను బాకర్ కి కూసుమంచి మండల ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ శుభాకాంక్షలు తెలిపారు. పారిస్ ఒలంపిక్స్2024 మన దేశం తరఫున తొలి మెడల్ సాధించిన షూటర్ మను భాకర్ కి కూసుమంచి మండల ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ అభినందనలు తెలిపారు. మను బాకర్ విజయం భారతదేశ ప్రజలందరినీ గర్వపడేలా చేసిందని ఇంకా ఒలంపిక్స్ లో భారతదేశం తరపున క్రీడలలో పాల్గొనే మహిళ క్రీడాకారులు భారతదేశ మహిళా మణులు మరెన్నో మెడల్ సాధించాలని ఆయన కోరారు. భారత్ కు తొలి పతాకం రావడం చాలా సంతోషకరం హర్షం వ్యక్తం చేశారు. ఒలంపిక్స్ లో 10 మీటరుల ఎయిర్ పిస్టల్ విభాగంలో222 .7 స్కోరుతో మను బాకర్ కాంస్య పథకం సాధించారని మను బాకర్ కు పాలేరు నియోజకవర్గ ప్రజల తరపున కుసుమంచి మండల ఎంపిటిసి మాదాసు ఉపేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్

## హనుమకొండ జిల్లా అవగాహన సదస్సు






**తారంగాలు/హన్మకొండ :క్రైమ్:**
భావి తరాలకు భవిష్యత్తు పై అవగాహన సదస్సు...సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని నక్కలగుట్ట శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీలో జరిగే సైబర్ క్రైమ్, గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ ...ఆపదలో డాయాల్ 100 , మైనర్ డ్రైవింగ్ ,తదితర సోషల్ మీడియా విషయాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సుబేదారి ఎస్ఐ ఘాలిబ్, పోలీస్ కానిస్టేబుల్ అశోక్, పోలీస్ సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేసిన బిజెపిని వ్యతిరేకించాలి





**-తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేయాలి**
**-బిజెపిపై పోరాటంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ముందుండాలి**
**-తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి.**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసిందని దీనిపై ప్రజలు బిజెపినివ్యతిరేకించాలని,కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కర్ణాటక తమిళనాడు కేరళకు అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ,కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిర్మల సీతారామన్ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేశారని, తెలంగాణకు అన్యాయం చేసిన బిజెపి సంబంధించిన ఎంపీలు కనీసం నోరు మెదపకుండా ఉన్నారని,రాష్ట్ర ప్రజలకు బిజెపి ఎంపీలు బడ్జెట్ విషయంలో సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేసిందని బిజెపిని నిలదీయాలని, ఒత్తిడి పెంచాలని వారు అన్నారు.బిజెపిపై చేసే పోరాటంలో కాంగ్రెస్ ముందుండిపోరాడాలని వారు పిలుపునిచ్చారు. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసే న్యాయబద్ధమైన విషయాల్లోసహకరిస్తామని వారు అన్నారు.సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతుతెలంగాణ రాష్ట్రంలో మరియు దేశవ్యాప్తంగా పెరుగుతున్న బిజెపి ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని వారు అన్నారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు గత బిఆర్ఎస్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారని ప్రజా ఉద్యమాలు చేస్తున్న తరుణంలో సిపిఎం కార్యకర్తలు కదిలి ప్రజా పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులుకేటాయించకుండా ఉత్తుత్తి మాటలు మాట్లాడితే ఉపయోగం లేదని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు ఇప్పుడు కాంగ్రెస్ కూడా మాటలకే పరిమితమై ప్రజలనుఅయోమయంలో పడేస్తున్నారని నూతన రేషన్ కార్డుల పై వెంటనే జీవో విడుదల చేయాలని వారు అన్నారు.పేద ప్రజలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమాలను అరిస్తూ నిర్బంధాలను ప్రయోగిస్తుందని గత బిఆర్ఎస్ విధానాలను కాంగ్రెస్ అనుసరిస్తే పోరాటాలు తప్ప మరొకటి లేదని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు,మేక అశోక్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిరిపంగి స్వామి,జెల్లెల పెంటయ్య,బొడ్డుపల్లి వెంకటేష్,దయ్యాల నరసింహ,మాయ కృష్ణ,గంగాదేవి సైదులు,బొల్లు యాదగిరి,ఎండి పాషా, బండారు నరసింహ, దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాస చారి,బూరుగు కృష్ణారెడ్డి,మద్దెపురం రాజు,గుండు వెంకటనర్సు,గడ్డం వెంకటేష్,అవ్వరు రామేశ్వరి, రాచకొండ రాములమ్మ,మండల కార్యదర్శులు ధూపటి వెంకటేష్,గాడి శ్రీనివాస్,బురు అనిల్, వేముల భిక్షం,మండల నాయకులు తుర్కపల్లి సురేందర్,కూర శ్రీనివాస్,చీరిక శ్రీశైలం రెడ్డి,మెరుగు వెంకటేశం,కవుడే సురేష్,గర్దాసు నరసింహ,కందాడి సత్తిరెడ్డి,వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల తనిఖీ

**-మండలం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు**



**తరంగాలు /నర్సింహులపేట**
మండలంలోని అంగన్వాడి సెంటర్లను మంగళవారం గ్రామ కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు. అనంతరం శాంటెజర్, సబ్బు లిక్విడ్ వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన ప్రతి ఒక్కటి రికార్డు పరంగా ఉండాలని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని పిల్లల సంఖ్యను పెంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సమ్మెట లలిత, వేములశ్రావణి, సువాసిని, విమల, హరిత, ఆయాలు, కారోబార్ బేతమల్ల రమేష్, చిన్నపిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీరామలింగేశ్వరస్వామీ దేవస్థానం ఛైర్మన్

**-గుండెగానీ అయిలయ్య గౌడ్**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నూతన ఎస్సై ఎస్ కృష్ణయ్యని మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుండెగానీ అయిలయ్య గౌడ్.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్ మాట్లాడుతూ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)శాలివాహన సంఘం అధ్యక్షులు ఎలగందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో 13 మంది అరెస్ట్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
మిర్యాలగూడ రూరల్ పరిధిలో గల రైల్వే స్టేషన్ వద్ద గంజాయి అమ్ముతూ... వినియోగిస్తున్న 13 మందిని అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు వివరాలను వెల్లడించారు. కొంత మంది గత కొన్ని రోజుల నుండి గంజాయి అమ్మటం,కొనటం చేస్తున్నారనే విశ్వనీయ సమాచారం మేరకు రూరల్ పోలీసులు ఈనెల 29న సాయంత్రం రైల్వే స్టేషన్ వద్ద చెట్ల కింద కొంత మంది చేతిలో కవర్లు తో ఉండటం గమనించిన పోలీసులు నిగా పెంచి మాచర్ల నుండి శివ, నాగరాజు, మంజుల లక్ష్మి, ఎండు గంజాయిని తీసుకొని మిర్యాలగూడ రైల్వే స్టేషన్ వద్దకు రాగా షేక్ సమీర్, సిరిపాటి రవీందర్,అంజి, ఆంజనేయులు,చెలిమండ్ల సుభాష్,ఉపేందర్,మీసాల ప్రదీప్,బీహార్ కు చెందిన యాదాద్రి పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న లల్లు కుమార్ యాదవ్ లు 100 గ్రాముల చొప్పున కొనుగోలు చేసే క్రమంలో వారిని పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి1.95 గ్రాముల ఎండు గంజాయిని ఐదు సెల్ ఫోన్ లను, 35 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.గంజాయి విలువ సుమారు 26వేలు ఉంటుందని తెలిపారు.కేసును ఛేదించిన వారిలో రూలర్ సిఐ వీరబాబు,రూలర్ ఎస్ఐ నరేష్,వాడపల్లి ఎస్సై రవి, వేములపల్లి ఎస్ఐ విజయ్ కుమార్,సిబ్బంది యాదగిరి, రాముల నాయక్, ఉమాపతిరావు,ప్రభాకర్ రెడ్డి, రవి,సైదా నాయక్,శ్రీను, శ్రీనివాసరెడ్డి,శ్రీను నాయక్, వెంకటేశ్వర్లు, మహిళా కానిస్టేబుల్ఉష, గోపి,నాని, రమణ, సైదయ్య,మురళి, తదితరులు పాల్గొన్నారు

## సంపాదనలో కొంత భాగం సేవకు వినియోగించాలి

**-మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి.**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పుట్టిన ప్రతి వ్యక్తి తన జీవితకాలంలో ఎదుటి వ్యక్తికి సాయపడాలన్న సంకల్పంతో జీవిస్తూ తన సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని సేవకై వినియోగించాలని అప్పుడే మనిషి జన్మకు సార్ధకత ఏర్పడుతుందని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు మంగళవారం నాడు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకను గణేష్ టెంపుల్ పెయింటర్స్ అడ్డా శ్రీ వెంకటేశ్వర పెయింట్స్ దుకాణం వద్ద ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మరియు రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పేదలకు, పెయింటర్స్ కు అల్పాహార వితరణ సేవలో పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న ఇట్టి అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని...ఎవరి నుండి విరాళాలు సేకరించకుండా సొంతంగా వారి డబ్బులతో నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి సేవలు మరెన్నో నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, మల్లారెడ్డి, కోశాధికారి బి.యం. నాయుడు, ముక్కపాటి వెంకటేశ్వర్లు, రాంబాబు, గుండా రామారావు, డబ్బికార్ మల్లేష్, పాండు, మంద రాజు, పాశం గోవర్ధన్ రెడ్డి మరియు పెయింటర్స్ పాల్గొన్నారు.

## క్షేమంగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చాలి






**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**తరంగాలు/హన్మకొండ: క్రైమ్**

ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి,వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చాల్సిన బాధ్యత మీపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటి ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సును మంగళవారం స్థానిక ములుగు రోడ్డులోని వెంకటేశ్వర గార్డెన్స్‌లో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయిన ఈ సదస్సులో ముందుగా ఆటో డ్రైవర్లు ఎవిధంగా రోడ్లపై ఏ విధంగా డ్రైవింగ్ చేయాలి, ఎలాంటి నిబంధనలను పాటించాల్సి వుంటుదనే దానిపై ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఆర్.టి.ఓ అధికారులకు సూచించారు. అలాగే ఈ సదస్సు ఆటో డ్రైవర్లు ఎదుర్కోంటున్న సమస్యలను కూడా పలువురు ఆటో డ్రైవర్లు పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖాకీ యూనిఫారం ధరించే పోలీస్, ఆటోడ్రైవర్లు ఇరువురు ప్రజలకు సేవలందించేవారమని, ప్రధానంగా నగరంలో ఎంతో మంది డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ఆటోలు నడుపుతున్నారు. వీరికి ప్రమాదవశాత్తు ఎదైన జరిగితే భీమా నుండి ఎలాంటి లబ్ది రాదని, కావున లైసెన్స్ లేని డ్రైవర్లకు ట్రాఫిక్ మరియు ఆర్.టి.ఒ అధికారులతో సమన్వయంతో లైసెన్స్‌లు అందించేందుకు పూర్తిగా కృషి చేస్తామని, నగరంలో తిరిగే ఆటోల సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత ట్రాఫిక్ స్టేషన్లలో వుండే విధంగా ఆటో డ్రైవర్ల యూనియన్ జాగ్రత్త పడాలని, ఆటో డ్రైవర్ల క్షేమంగా కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని. ప్రధానంగా ఆర్ధరాత్రి వేళకూడా ట్రై సిటికి వచ్చిన ఇతర ప్రదేశాల నుండి వచ్చే ప్రజలను ఆటో డ్రైవర్లను వారిని క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తారనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని, ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ఆటోలను నడపాల్సి వుంటుందని. అలాగే రోడ్లపై ఇతర వాహనదారులకు ఇబ్బంది పెట్టేవిధంగా రోడ్లపై ఆటోలను నిలపవద్దని,ఆటో వెనుక భాగంలో ఎలాంటి ప్రచార పోస్టర్లు లేకుండా చూడాలని, దయచేసి సౌండ్ బాక్స్‌లు, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, మీరు చేసే చిన్న పోరపాట్ల వల్ల ఎంతో మంది ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం పోంచి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సదస్సులో తమ ఆటో ప్రయాణికులు మరిచిపోయిన ఖరీద్యెన వస్తువులని తిరిగి అందజేసిన ఆటో డ్రైవర్లను పోలీస్ కమిషనర్ సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగృతి కళాబృందం సభ్యుల బృందగానం ఆటో డ్రైవర్లను ఆలోచింపజేసినవిగా వున్నాయి. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఎసిపి సత్యనారయణ, వరంగల్ ఏసిపి నందిరాంనాయక్, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు రామకృష్ణ,షూకూర్,నాగబాబు,ఆర్.టి.ఓ అధికారులు రామేష్ రాథోడ్, జైపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐలు విజయ్, రామారావు,ఉమాకాంత్‌తో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యులు కాండి





**-ముస్లిం మత పెద్దలలో ఎమ్మెల్యే -బిఎల్ ఆర్**

ిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం మస్జీద్ అర్ఫాత్ (చిన్న మసీద్ ) నందు ముస్లిం మైనారిటీ మత పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం , పర్యావరణ పరిరక్షణ కోసం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్చంధ కార్యక్రమాలకు మిర్యాలగూడ నియోజకవర్గ మైనారిటీ సోదరుల సహాయ సహకారాలు అందించాలని .. ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ కార్యక్రమంలో, వన మహోత్సవంలి కార్యక్రమంలో వారు కూడా భాగస్వామ్యులు కావాలనీ కోరడం జరిగింది.. వెంటనే స్పందించిన పెద్దలు ఎమ్మెల్యే చేపడుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో తమ వంతుగా వారు కూడా భాగస్వామ్యులు అవుతామని ఆగస్టు 11 ఆదివారం రోజు తమ బాధ్యతగా అవంతిపురం లోని ఈద్గా పరిసరాలలో 2వేల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.వారి విన్నపాన్ని స్వాకరించడంతో ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.. అలాగే ఆగస్టు 15 ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కూడా ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువులు , పెద్దలు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 17 ఫోన్లు అందజేత

**-మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో బాధితులకు అందజేసిన సిఐ. మల్లయ్య**





**తరంగాలు/మిల్స్ కాలనీ క్రైమ్:**

మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి లోని వేర్వేరు చోట్ల పోగొట్టుకున్న 17 సెల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి మంగళవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో బాధితులకు 17 ఫోన్లను ఇన్స్పెక్టర్ పి .మల్లయ్య అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మల్లయ్య మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులకు వారి సెల్ ఫోన్లను అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా టెక్ టీం విదులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఇన్స్పెక్టర్ అబినందించారు.

## ప్రైవేట్ టీచర్స్ డిమాండ్లను పరిష్కరించాలని

**-జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందించిన టిపిటిఎస్ నాయకులు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఖమ్మ విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ ని కలిసి ప్రైవేటు టీచర్స్ సమస్యల ను పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ప్రైవేట్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని, ప్రభుత్వ సెలవు దినాల్లో, రెండవ శనివారం నాడు స్కూల్స్ నడిపిన యాజమాన్యాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా డిఇఓ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపీటియఫ్ నాయకులు కోరకొప్పు.రామారావు దామాల సత్యనారాయణ , సురేష్, సరిత ,ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**-డా. కేవీ కృష్ణారావు**
**-ఉద్యమకారుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**




**తరంగాలు /ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణ ఉద్యమకారులఫోరం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవంలి , సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులు కుటుంబాన్ని ప్రక్కన పెట్టి అన్ని తామై వీరోచితంగా పోరాటపటిమను కనబర్చారు. కానీ రాష్ట్రం సిద్ధించాక గత కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్షధోరని వల్ల ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా నష్టపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలు సంధర్బంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు చూసి కాంగ్రెస్‌లి పార్టీని ఆదరించి, ఆ పార్టీ గెలుపు కోసం ప్రచారం చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 చదరపు గజాల ఖాళీ స్థలము మరియు ఇంటి నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని మరియు ప్రభుత్వా నామినేటెడ్ పోస్టులలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సంధర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క గారికి, జిల్లా మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ద్వారా విన్నవించుకుంటున్నాం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , ఉద్యమకారులు బొమ్మేరా రామ్మూర్తి , డోకూపర్తి సుబ్బారావు , బత్తిన మధు గౌడ్ , రవిచంద్ర చౌహన్ , పగడాల నరేందర్ , జడల వెంకటేశ్వరావు , షేక్ నాగుల్ మీరా , భట్టు రాజేందర్ నాయక్ , మంచికంటి నరేష్ , లింగనబోయిన సతీష్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , పిట్టల నాగేశ్వరావు , మోదుగు ఆశీర్వాదాం , పసుపులేటి నరసయ్య , చేరుకుపల్లి నాగేశ్వరావు , మిర్యాల నాగరాజు , భూక్యా శ్రీనివాస్ నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , దేవిరెడ్డి విజయ్ , నెల్లూరి అచ్చుతా రావు , పెళ్లూరి విజయ్ కుమార్ , వీరన్న , రమేష్ నాయక్ , తీగలబంజారా సతీష్ , దరిపల్లి వీరబాబు , బురాన్ , అసిఫ్ , వసీమ్ ఖాన్ , మోతుకూరి వెంకటాచారి , జంగిపల్లి రవి , బలిన భాస్కర్ రెడ్డి , అశోక్ సింగ్ , రామకృష్ణ , కోటేష్ యాదవ్ , రెడ్డెబోయిన వరలక్ష్మి , గ్లోరీ , గద్దల స్రవంతి , అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , పమ్మి రవి కళాబృందం తదితరులు పాల్గొన్నారు .

# నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు





## -హనుమకొండ ఏసిపి కే దేవేందర్ రెడ్డి

**తరంగాలు/హన్మకొండ:క్రైమ్:**
వరంగల్ మహానగరంలో నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని నిందితులు ఎంత వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని .. హనుమకొండ ఏసీపీ కే .దేవేందర్ రెడ్డి అన్నారు.. మంగళవారం హనుమకొండలోని వాజ్ పాయ్ కాలనీలో ముగ్గురు ఇన్స్పెక్టర్ లు సుబేదారి సిఐ ,హనుమకొండ సిఐ, కే యు సి ఐ, లతో కలసి సైబర్ క్రైమ్ , మైనర్ బాలురు వాహనాలు నడపటం, నేరాలు, అసంఘిక కార్యకలాపాలు డ్రగ్స్,గంజాయి ఇతర నేరాలు జరుగుతున్నాయా... ఎవరైనా అనుమానితుల పట్ల స్థానిక రపోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని స్థానిక కాలనీవాసులకు అవగాహన కల్పించి సంబంధించినవి, పత్రాలు లేని వాహనాలు ఉండగా వాటిని సీజ్ చేయడం జరిగింది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఎవరైనా అనుమానం కలగే విధంగ ఉన్నట్లు గుర్తించినట్లయితే .కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్లకు తెలియపరచాలని ప్రజలకు అవగాహన కల్పించారు. 15 టూ వీలర్స్ ,2 ఆటోలు ని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి, హన్మకొండ ఇన్స్పెక్టర్ వై సతీష్, యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ సంజీవ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్లు 10, 60 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన అరూరి





**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన మట్టపల్లి యాదగిరి తల్లి మట్టపల్లి సావిత్రమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి బిజెపి నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మట్టపల్లి లక్ష్మణ్ రావు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం పెద్దమ్మగడ్డ ప్రాంతానికి చెందిన బోడ డిన్న బాబాయ్ కొత్తగూడెం మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ డాక్టర్ బోడ కుమారస్వామి గుండెపోటుతో మరణించగా వారి పార్తివదేహానికి మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ నివాళులర్పించారు.వీరి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ అభివృద్ధి

## -సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య.






**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :**
ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ అభివృద్ధి సాధ్యమని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య అన్నారు.మంగళవారం సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఉర్సుగుట్ట సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సింగారపు బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర నాయకులు కామ్రేడ్ జి నాగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారానికి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేసి పేద ప్రజల సంపదను దోచి కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుంది అన్నారు.దాంతోపాటు ప్రజలకు ఉచితంగా అందించవలసిన విద్య, వైద్యం కార్పోరేట్ బడా బాబులకు కట్టబెట్టి కమిషన్లకు కక్కృతి పడి ఇవ్వడం జరుగుతుంది .అంతేకాకుండా కార్మిక చట్టాలు కుదించి కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి, రైల్వే, విమానశ్రయం, ఓడరేవులు మొత్తం ప్రైవేటు పరం చేస్తుందని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 400 సీట్లు వస్తాయని మాటలు చెప్పిన మోడీ కేవలం మిత్రపక్షాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే పరిస్థితి బిజెపి ప్రభుత్వానికి ఏర్పడింది. అయినా ఈ ప్రభుత్వం మళ్లీ కులమతాల పేరుతో రాజకీయం చేస్తుందన్నారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా వైద్యం వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ సంక్షేమ పథకాలకు నిధులు తగ్గించి కార్పొరేట్ వ్యవస్థకు లాభం చేకూరేలా బిజెపి ప్రభుత్వం బడ్జెట్ పెట్టడం జరిగింది.రాబోయే కాలంలో ఈ బీజేపీ ప్రభుత్వం ద్వారా ప్రజల మీద అనేక భారాలు పడబోతున్నాయని ఈ దుర్మార్గపు పాలనను వ్యతిరేకించడానికి ప్రజలు మేధావులు ఈ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కంకణ బదులు కావాలని ప్రజా ఉద్యమాలను విస్తృతంగా నిర్మించి ముందుకు పోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, నలిగంటి రత్నమాల ,ముక్కెర రామస్వామి, కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రుణమాఫీతో ఆర్థికంగావృద్ధి చెందాలి






## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రెండో విడత రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. మొదటగా హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదల చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం అమలులో భాగంగా ఈరోజు రెండో విడత నిధుల విడుదల లో భాగంగా 1,50,000 లోపు రుణాలు ఉన్న రైతులు అందరికీ తమ ఖాతాల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో రెండో విడత రైతు రుణమాఫీ లో భాగంగా16377 మంది లబ్ధిదారుల కు గాను 137,21,96,477 రూపాయలు ఈ రోజు రైతుల ఖాతా ల లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు తమ ఇల్లు మరియు పొలాలలో నీటి కుంటలు ఏర్పాటుకు ఉపాధి హామీ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆ నీటి కుంటల్లో ప్రభుత్వం తరఫున ఉచితంగా అజోల్ల నాచు పెంపకం చేపట్టమన్నారు. నీటి కుంటలో కొర్రమీను చేపలు పెంపకం ప్రయోగాత్మకంగా చేపట్టాలన్నారు. దీని ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.రైతులు పశు సంపద సంరక్షణలో భాగంగా పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన పశువుల కొట్టాలకు తిరిగి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు.జిల్లాలోని ములకలపల్లి మండలం పాతూరు గ్రామంలో రైతులు చేపలు పెంపకం చేపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా దుమ్ముగూడెం లోని రైతులు బాతులు పెంపకం ద్వారా మంచి లాభాలను గడిస్తున్నారని, దేశంలోని చాలా రాష్ట్రాల్లో రైతులు బాతులు పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రైతులు రుణమాఫీ ద్వారా వచ్చిన డబ్బుతో పొలాన్ని సారవంతంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మన జిల్లాలో రైతుబిడ్డ అంతర పంటలు చేపలు మరియు బాతులు పెంపకం తదితర పంటల ద్వారా సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆదాయం కంటే ఎక్కువ ఆదాయం వ్యవసాయం ద్వారా సంపాదించవచ్చు అని తెలిపారు.రైతులు ధైర్యం చేసి వినూత్న పంటల వైపు అడుగు వేయాలని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీలో ఎటువంటి సమస్య వచ్చినా బ్యాంకర్లు ఏ ఈ ఓ కు తెలియజేయాలని వారు వెంటనే సమస్యను జిల్లా కార్యాలయానికి తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు.రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను వినియోగించుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రైతులకు ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వ యంత్రాంగం మరియు అధికారులు అన్నివేళలా సిద్ధంగాఉంటారని తెలిపారు.అనంతరం రైతు రుణమాఫీ రెండో విడత నిధులు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన రైతులకు కలెక్టర్ చెక్కులు అందించారు.ఈ కార్యక్రమంలో డీసీ ఎస్ఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార అధికారి ఖుర్షిద్,కెవికె శాస్త్రవేత్త లక్ష్మీనారాయణమ్మ, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, అన్ని బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కోటమైసమ్మ బోనాలు



**బాలానగర్ తరంగాలు**
బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం కోట మైసమ్మ బోనాల వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాలను ఊరేగింపు నిర్వహించి బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. గ్రామ పెద్దలు, రాజకీయ ప్రముఖులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుదర్శన్ గౌడ్ భౌతిక దేహానికి మోకుదెబ్బ నాయకుల నివాళి



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
ద్వారక పేట,సర్వాపురం గౌడ సంఘము మాజీ అధ్యక్షులు విలసాగరం సుదర్శన్ గౌడ్ అనారోగ్యం తో స్వర్గస్తులయ్యారు. మంగళవారం మోకుదెబ్బ నాయకులతో కలిసి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులరించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ ప్రచార కార్యదర్శి గుళ్ళపల్లి ఉమేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్,చెన్నారావు పేట మండలం అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, మండలం కార్యదర్శి గంధసిరి సాంబరాజు గౌడ్, నర్సంపేట మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ విలసారపు నరేందర్ గౌడ్, డీలర్ కొయ్యేడి సంపత్ గౌడ్, పులి తిరుపతి గౌడ్, గిరగాని దుర్గేష్ గౌడ్ ఊడ్గుల సునీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రెండవ విడత

# వృక్ష సంపద పంటల రక్షణ చర్యలు చేపట్టండి

**-లోక్ సభ లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**-సత్వర చర్యలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి లిఖిత సమాధానం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** వృక్ష సంపద రక్షణ, వ్యవసాయ భూమి స్వాధీన అంశాలపై ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వకంగా మంగళవారం సమాధానం ఇచ్చారు. రైతుల జీవనోపాధిని నాశనం చేస్తూ, అభివృద్ధి కోసం భూమిని సృష్టించేందుకు చెట్లు, వ్యవసాయ పంటలు ఎక్కువగా నేలమట్టం అవుతున్నాయన్నది వాస్తవం కాదా అని ఎంపీ ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ముందస్తు సమాచారం లేకుండా.. ప్రత్యామ్నాయంగా నాటే విధానం చేపట్టకుండా వృక్షాలను నరికేస్తున్నారని తెలిపారు. భూమికి ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారం ఇప్పించాలని అన్నారు. కేంద్రం తీసుకుంటున్న చర్యలు వివరించాలని కోరగా.. కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ స్పందించి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. రైతుల కోసం జాతీయ విధానం-2007 (ఎన్ పి ఎఫ్-2007) కింద, రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ జీవ సంభావ్యత ఉన్న భూములను సాగు చేయలేని భూమి, లవణీయత, ఆమ్లత్వం వంటి వాటితో ప్రభావితమైన భూములను పారిశ్రామికంగా సహా వ్యవసాయేతర అభివృద్ధి కార్యకలాపాల కోసం కేటాయించాలని సూచించబడ్డాయని తెలిపారు. వృథాగా ఉన్న భూమి, నీటిపారుదల లేని భూమిలో ప్రాజెక్టులను ఏర్పాటు చేయవచ్చని సిఫార్సు చేసిందని తెలిపారు. చెట్ల రక్షణ, నిర్వహణ ప్రధానంగా రాష్ట్రాల బాధ్యత అని పేర్కొన్నారు. న్యాయస్థానాల ఆదేశాల ప్రకారం చెట్ల నరికివేతకు సంబంధించిన అనుమతిని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనలు మంజూరు చేస్తాయని..ఇంకా, భూసేకరణ, పునరావాసం విషయాలు పారదర్శకంగా ఉండేలా చూస్తున్నామని జవాబిచ్చారు.






**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఇతర మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు.రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు విడుతలలో కలిపి మన జిల్లాలో మొత్తం 91 వేల 973 మంది రైతులకు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 57 వేల 857 మంది రైతులలో దాదాపు 51 వేలకు పైగా రైతులకు రూ. 258 కోట్ల 25 లక్షల 75 వేల 451 ల మొత్తం రైతుల ఖాతాలలో జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ అన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 34 వేల 116 మంది రైతులకు రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు.రుణమాఫీ పథకం పై రైతులు ఫిర్యాదులను నమోదు చేసుకొని, పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో గ్రీవెన్స్ సెల్ సైతం ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ అన్నారు.రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు.అనంతరం వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశమై వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు, క్రొత్త ప్రయత్నాలు చేయాలన్నారు. రైతు వేదికలలో టాయిలెట్లు, ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు తదితర అన్ని మౌలిక సదుపాయాల కల్పన చేస్తామన్నారు. కలెక్టరేట్ ప్రవేశం వద్ద రైతు కుటుంబం, వ్యవసాయ భావనతో పెయింటింగ్ లు వేయించినట్లు, రైతులు, వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యత ను దృష్టిలో పెట్టుకొని ఇట్టి పెయింటింగ్ లు వేయించినట్లు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సంబంధ, రైతు అభివృద్ధి, సంక్షేమానికి వ్యవసాయ అధికారులు చేపట్టే చర్యలకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ నల్లమల వెంకటేశ్వర రావు,జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, బ్యాంకర్లు,వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు గుణపాఠం చెప్పినా మోడీ వైఖరి మారలేదు







**-తెలంగాణకు బడ్జెట్ లో అన్యాయంపై బీజేపీ ఎంపీలు పోరాడాలి**

**-ఖిలా వరంగల్ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం**

**-సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :** దేశంలో మెజారిటీ ప్రజలు పార్లమెంటు ఎన్నికలలో గుణపాఠం చెప్పినా ప్రధాని మోడీ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ హంటర్ రోడ్ లోని పీ ఆర్ ఆర్ హాల్ లో సీపీఐ ఖిలా వరంగల్ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఓర్సు రాజు అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమంలో చాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ తిరిగి పాతపద్దతులనే అవలంబిస్తూ నిరంకుశ, నియంతృత్వ విధానాలనే అనుసరిస్తున్నాడని విమర్శించారు. ఇండియా కూటమిలో ఉన్న రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా వివక్షకు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణా కు మొండి చేయి చూపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి తెలంగాణ పట్ల తన వివక్షతను, విద్వేషాన్ని ప్రదర్శించారని విమర్శించారు. మొదటి నుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమే చూపిస్తున్నారని అన్నారు.గత పదేళ్లుగా రాష్ట్రానికి ప్రతి బడ్జెట్ లో అన్యాయం చేస్తూనే వచ్చారని అన్నారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన మోడీ తెలంగాణ అభివృద్ధిని కూడా మొదటి నుండి అడ్డుకుంటూ వస్తున్నాడని దుయ్యబట్టారు. గత పార్లమెంటు ఎన్నికలలో మెజారిటీ ప్రజలు తిరస్కరించిన బలహీన ప్రధానమంత్రి అయిన మోడీ తన కుర్చీ నిలుపుకోవడం కోసం ఏపీ, బీహార్ సీఎం లకు భయపడి ఆ రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించారని అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపినందుకు, విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, అధిక నిధులు రాబట్టడంలో విఫలమైనందుకు కేంద్ర మంత్రులతో పాటు బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా వదిలేయడాన్ని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని, ఇక తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేస్తారని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకుని వెళ్ళి కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. గత బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు రోజు కొకటి వెలుగులోకి వస్తున్నాయని కాళేశ్వరం మేడిగడ్డ నుండి మొదలుకొని ధరణి పోర్టల్, విద్యుత్ ప్లాంట్లతో పాటు ఇటీవల మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ రూ. 1400 కోట్ల జీఎస్టీ కుంబకోణం వరకు బాధ్యులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నా ఆయనను ప్రభుత్వ సలహాదారుగా నియమించుకున్న కేసీఆర్ స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కే బాష్ మియా, పనస ప్రసాద్ సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్, మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఓర్సు రాజు,నాయకులు బుస్స రవీందర్, గన్నారపు రమేష్, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య,సంగి ఎలేందర్, దామెర క్రిష్ణ, తాళ్లపల్లి జాన్ పాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదెళ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షన్నర రుణమాఫీ చారిత్రాత్మకం

**-కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతకు ఇది నిదర్శనం**

**-వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం వైరా :** రెండు లక్షల రుణమాఫీ దేశ చరిత్రలోనే సంచలనమని ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీసుకున్న సాహసోపేత నిర్ణయని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. రైతు ఋణమాఫీ రెండో విడత కార్యక్రమం సందర్భంగా వైరా నియోజకవర్గ ప్రాంత రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న సంక్షేమాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్థిక వెసులు బాటు గురించి అలోచించకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి మొదటి విడతలో లక్షలోపు రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేసి నేడు రెండో విడతలో లక్షన్నర లోపు ఋణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీ నిబద్దతకు నిదర్శనం అన్నారు.ఎన్ని అడ్డంకులెదురైనా కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో భాగంగా రాహుల్ గాంధీ రైతులకిచ్చిన మాట కోసం సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ,వెనుకడుగు వేయరని కొనియాడారు.అలాగే చివరి విడతలో రెండు లక్షల్లోపు రుణ మాఫీ కూడా ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని,హామీ ఇచ్చిన ప్రకారం ఇంత పెద్ద ఎత్తున ఋణమాఫీ చేస్తుంటే ప్రతి పక్షాలకు ఏం చేయాలో పాలు పోక అనవసర విమర్శలకు దిగుతుందని రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు.అందుకే రైతులంతా వారి కపట ప్రేమను గుర్తు పెట్టుకోవాలని కోరారు.తాజా బడ్జెట్ లో వ్యవసాయ,దాని అనుబంధ రంగాలకు కేటాయించిన నిధులు గమనిస్తే ఇది రైతు సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వమని అర్థం చేసుకోవాలని కోరారు.అర్హులందరికీ రుణ మాఫీ బ్యాంకు ఖాతాల్లో జమవుతుందని సాంకేతిక కారణాలు,పట్టా రాని వాళ్ళకు,ఇతర సమస్యల వల్ల ఎవవరికైనా రాకపోతే అనవసరంగా ఆందోళన చెందవద్దని,వైరా నియోజకవర్గ రైతుల సమస్యలను అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని రైతుల పక్షాన న్యాయం జరిగేలా చెయ్యాలని కోరారు.ప్రజలకు మంచి చేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే స్థానిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి ప్రోత్సహించాలన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# దొడ్డి దారిన ఉద్యోగాలు..!!

-నకిలీ సర్టిఫికెట్లతో బురిడీ...?
-జిల్లా అధికారికి ఫిర్యాదు..!?
-" తరంగాలు" పత్రికా చేతిలో కీలక ఆధారాలు..!?
-కలెక్టర్ దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి..?




**తరంగాలు, ఖమ్మం:**
ఖమ్మం జిల్లా మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖలో 2016-17 సంవత్సరంలో దివ్యాంగుల బ్యాక్లాగ్ కోటాలో వెలువడిన నోటిఫికేషన్ లో కొందరు అభ్యర్థులు నకిలీ విద్యఅర్హత పత్రాలతో ఉద్యోగం పొందేందుకు ప్రయత్నించగా అధికారులు గుర్తించి,స్టడీ సర్టిఫికెట్లు రిజెక్ట్ చేశారు.ఇదే అభ్యర్థులు మళ్ళీ 2017-18 లో నిర్వహించిన, దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల్లో వాచ్మెన్, ఆఫీస్ సబార్డినేట్లు గా ఉద్యోగాలు సాధించారు. వివరాల్లోకి వెళితే...2014 జూన్ 2, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఖమ్మం జిల్లాలోని మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖలో ప్రతి రెండేళ్లకు ఒకసారి దివ్యాంగులకు బ్యాక్ లాక్ కోటాలో పోస్టులను భర్తీ చేస్తూ ఉంటుంది. 2015 సంవత్సరం నుండి 2018 సంవత్సరం వరకు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం సుమారు 60 పోస్టులు దివ్యాంగులకు బ్యాక్ లాగ్ కోటాలో ఉద్యోగాలను భర్తీ చేశారు. అయితే కొందరు వ్యక్తులు వాచ్మెన్, ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలలో నకిలీ విద్యార్హత పత్రాలతో, ఉద్యోగాలు సాధించినట్లు తెలుస్తోంది. గతంలో ఇదే శాఖలో పని చేసిన జిల్లా స్థాయి అధికారి దివ్యాంగ అభ్యర్థుల నుండి ముడుపులు తీసుకొని బ్యాక్ డోర్ ద్వారా ఉద్యోగాలు ఇచ్చాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2017- 18 సంవత్సరాలలో వెలువడిన నోటిఫికేషన్లలో ఈ అక్రమాలు జరిగినట్లు తెలుస్తుంది.

**వింతగా జిల్లా అధికారి తీరు...!??**
ఒక నోటిఫికేషన్ లో విద్యా అర్హత సర్టిఫికెట్లను నకిలీ సర్టిఫికెట్లు అని తేల్చిన అధికారులు, మరో సంవత్సరం వెలువడిన నోటిఫికేషన్ లో అభ్యర్థులు ఇంటి పేరు మార్చి స్టడీ సర్టిఫికెట్లు సమర్పించడంతో అంగీకరించిన జిల్లా స్థాయి అధికారి తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ రెండు నోటిఫికేషన్లలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నత అధికారులు దృష్టి సారించి, విచారణ నిర్వహిస్తే పలు విషయాలు బయటపడే అవకాశం ఉంతుందని,ఇప్పటికే కొందరు దివ్యాంగ నాయకులు జిల్లా అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు సమాచారం.2016 నోటిఫికేషన్లో స్టడీ సర్టిఫికెట్లు రిజెక్ట్ అయినా పసికల రాజు అనే అభ్యర్థి, 2018 సంవత్సరంలో వెలువడ్డ నోటిఫికేషన్ లో ప్రభుత్వ ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారు. మరో అభ్యర్థి చల్ల పద్మ 2016 సంవత్సరం నోటిఫికేషన్ లో స్టడీ సర్టిఫికెట్లు రిజెక్ట్ అయి, 2018 సంవత్సరం నోటిఫికేషన్లో భర్త ఇంటిపేరు...దండగల పద్మ పేరుతో స్టడీ సర్టిఫికెట్ సమర్పిస్తే అధికారులు యాక్సెప్ట్ చేసి, ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు. అయితే 2016 సంవత్సరంలో చెల్లని స్టడీ సర్టిఫికెట్లు 2018 వ సంవత్సరంలో ఎలా చెల్లిందనే విషయం అధికారులకే తెలియాల్సి ఉంది. 2018 నుండే ఇలాంటి అవకతవకలు జరిగాయా లేదా అంతకు ముందు నుంచే జరుగుతున్నాయా అనేది జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# వ్యవసాయ రంగాన్ని పెంచేలా రాష్ట్ర బడ్జెట్

-కాంగ్రెస్ పార్టీ నాయకులు భుజ్యా నాయక్
-అన్ని వర్గాలకు పెద్దపిట్ట వేసిందని కితాబు
-రూ.2.91లక్షల కోట్లతో తెలంగాణ వార్షిక బడ్జెట్



**బాలానగర్ తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ సర్కార్ ప్రోత్సహిస్తుందని, రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు భుజ్యా నాయక్ పేర్కొన్నారు. వీధి వ్యాపారులు మొదలు రైతులు పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వ్యవసాయ రంగానికి రూ.72 వేల 659 కోట్లు కేటాయించడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. వ్యవసాయం, సాగు, తాగునీటికి, విద్య , వైద్యం కాకుండా సబ్బండ వర్గాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. రూ.2.91లక్షల కోట్ల అంచనాతో పూర్తి స్థాయి బడ్జెట్ను సభలో ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం బడ్జెట్లో 33వేల కోట్లను కేటాయించినట్టు తెలిపారు. ప్రతి పంచాయితీకి పంచాయితీ భవనం, బీటీ రోడ్లను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు పార్టీలకతీతంగా అమలు చేస్తున్నారని అన్నారు. అతి తక్కువ కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.

# నలుగురు గంజాయ్ స్మగ్లర్ల అరెస్ట్



**మంచిర్యాల,తరంగాలు,**
మంచిర్యాల డిసిపి ,ఏసిపి అధికారు ల ఆదేశానుసారం మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం మంచిర్యాల పోలీస్ ఇన్స్పెక్టర్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తూ సమయంలో నలుగురు అనుమానితులను పట్టుకుని విచారించగా వారి వద్ద గంజాయి దొరికినట్లు తెలిపారు.మంచిర్యాల పట్టణానికి చెందిన బుక్క సారయ్య, అల్ మేకర్ శ్యామ్, మేస్త్రి మాదివాడకు చెందిన వెంకటేష్, బల్లార్షకు చెందిన షేక్ రిజ్వాన్, అతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశతో మహారాష్ట్ర బల్లార్షా నుండి మంచిర్యాల, సీసీ నస్పూర్, గోదావరి ఖని, చుట్టుపక్కల ప్రాంతాలకు ,కాలేజీలో చదివేటటువంటి విద్యార్థులకు గంజాయిసప్లై చేస్తూ అడ్డదారిన డబ్బులు సంపాదిస్తూ అమాయకుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లు తెలిసింది.వీరి వద్ద నుండి పోలీసులు పదకొండు వందల గ్రాముల గంజాయి తో పాటు 4000 రూపాయల నగదు, నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో కలిసి నడుద్దాం..

-దాస్ రాం నాయక్ తో ముద్ధం శ్రీనివాస్ యాదవ్ మంతనాలు



**బాలానగర్ తరంగాలు,**
రాబోయే స్థానిక ఎన్నికల్లో కలిసి నడవాలని బి.ఎం.పి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాస్ రాం నాయక్ ని కోరడం జరిగిందని బి ఎన్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు బాలానగర్ మండల పరిధిలోని పెద్దయపల్లి గ్రామ వ్యవసాయ క్షేత్రంలో దాస్ రామ్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల గురించి మాట్లాడటం జరిగిందన్నారు. ఎన్నికల్లో కలిసి పని చేయాలని ఒక అభిప్రాయానికి రావడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో కరాటే రవి తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజె ధ్యేయం





-త్వరలో జర్నలిస్టులకు తీపి కబురు.
-టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**హైదరాబాద్,తరంగాలు**
విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విధి విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మియాపూర్ హోటల్ అశోక గ్రాండ్ లో నూతన రాష్ట్ర కమిటీకి ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో రంగారెడ్డి,హైదరాబాద్,మేడ్చల్ జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు శేరిలింగంపల్లి యూనియన్ జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ని,కోశాధికారి వెంకట్ రెడ్డి లను ఘనంగా సత్కరించారు. ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీమ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి జాతీయ కౌన్సిల్ మెంబర్ సలీం మాట్లాడుతూ జర్నలిస్టులో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారని, జర్నలిజం అనేది కొంతమంది వ్యక్తులకు వ్యాపార రంగంగా చూస్తున్నారని ఆయన తెలిపారు. కానీ జర్నలిజంలో అనేక సంవత్సరాలు పనిచేస్తూ కుటుంబంలో అటు సొసైటీలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలుగా నేడు జర్నలిస్టులకు గుర్తింపు ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నికాసిగా పనిచేసే జర్నలిస్టు నిరంతరం అటు ప్రభుత్వ యంత్రాంగం ఇటు రాజకీయం అన్ని వర్గాల నుండి దాడులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. జర్నలిజం కోసం పనిచేసిన ఎంతోమంది సీనియర్ పాత్రికేయులు అనేక భౌతిక విదారులకు గురై మరణించిన సంఘటన కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. నిరంతరం ప్రజలకు వాస్తవాలను వెల్లడించడం కోసం అనునిత్యం కుటుంబానికి దూరమై ప్రజల మధ్య ఉండే వ్యక్తి కేవలం జర్నలిస్టు మాత్రమే అని ఆయన తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇచ్చిన మాటను ఏ ఒక్కటే నెరవేర్చలేదని అందుకు జర్నలిస్టులు కూడా నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఆ పోరాటంలో టీయూడబ్ల్యూజే ఎప్పుడు జర్నలిస్టు సమస్యల కోసం ముందుండి పోరాడిందని తెలిపారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం శాంతియుత మార్గంలో ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలు పరిష్కరించకపోతే పోరాటమే ఏకైక మార్గమని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా,ప్రధాన కార్యదర్శి వై అశోక్ , రంగారెడ్డి, హైదరాబాద్,మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,శంకర్ శిగా, బాల రాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కిషన్,సత్యనారాయణ,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాస్ రావు,నాగవేందర్ రెడ్డి,జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు గౌడ్,కార్యవర్గ సభ్యులు దారుగుపల్లి సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ నాయకులు కొండా విజయ్ కుమార్, తిరుపతి రెడ్డి,మాధవ రెడ్డి,ప్రణయ్ ముదిరాజ్,అశోక్ యాదవ్, వరుణ్,డి శ్రీనివాస్,సాద నరేష్, ప్రవీణ్,గోవర్ధన్ రెడ్డి, నాగేష్,శంకర్,యాసిన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# రాజా సాబ్ వింటేజ్ లుక్

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ చేస్తున్న సినిమాల సినేరియానే భిన్నంగా ఉంటున్నాయి. హాలీవుడ్‌ని తలపించే సినిమాలు చేస్తున్నారాయన. ఇప్పటివరకూ వచ్చిన సినిమాలన్నీ దాదాపు అలాంటివే. ప్రస్తుతానికి ఆ విధానానికి కాస్త కామా పెట్టి, ఆయన చేస్తున్న పూర్తి స్థాయి తెలుగు సినిమా 'రాజా సాబ్'. ఇది ఫక్త్ టాలీవుడ్ మార్క్ ఎంటర్‌టైనర్ అని చెప్పాలి. పైగా తన ఇమేజ్‌కి భిన్నంగా రొమాంటిక్ హారర్ కామెడీ కథలో ప్రభాస్ నటించడం మరో విశేషం.పీపుల్ మీడియా ఫ్యాక్టర్ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు మారుతి. విడుదలకు ముందే ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న పాన్‌ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏడాది ముందు నుంచే మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేశారు. సోమవారం ఈసినిమా గ్లింప్స్‌ని విడుదల చేశారు. ప్రభాస్ వింటేజ్ లుక్ ఈ గ్లింప్‌కే కొత్త అందాన్ని తెచ్చిందని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమా షూటింగ్ 40శాతం పూర్తయిందని, ప్రభాస్ ఫ్యాన్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయే తీపి జ్ఞాపకంగా ఈసినిమా నిలుస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు

# తెలుగులో శ్రీలీల దూకుడు

తెలుగు నాట వరుస భారీ సినిమాలతో దూసుకుపోతోంది అచ్చ తెలుగు సోయగం శ్రీలీల ఈ యేడు గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ముద్దగుమ్మ ఈమధ్య సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి తన ఎడ్యుకేషన్ పూర్తి చేసే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో సెలవు లభించినప్పుడల్లా విహార యాత్రలు చేస్తోంది. ప్రైవేట్ కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొంటోంది. ఈజాగా శ్రీలీల ఓ మ్యాగ్జిన్ కోసం బంగారు వర్ణం డ్రెస్‌లో దర్శనమిచ్చి అహుతులను షాక్‌కు గురి చేసింది.ఇంతకుముందు కన్నా కాస్త గ్లామర్‌ను జత చేసి హోయలు పోతూ తన అభిమానులకు సరికొత్త ట్రీట్ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.





# కల్యాణ్‌రామ్ ఫైరింగ్ మూడ్..


## - NKR 21 క్లైమాక్స్ కోసమే అన్ని కోట్లా..?

బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి NKR 21. ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే NKR 21 అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలున్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. అశోక క్రియేషన్స్ తెరకెక్కిస్తోంది. అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.అలా ఎలా సినిమా తర్వాత అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ మూవీ క్లైమాక్స్ షూట్ పూర్తయింది. ఈ కీలక సన్నివేశాన్ని కల్యాణ్ రామ్ టీం 30 రోజులకుపైగా చిత్రీకరించిందట. హైదరాబాద్ శివారు ప్రాంతంలో వేసిన ప్రత్యేక సెట్‌లో ఈ షెడ్యూల్‌ను చిత్రీకరించారు. అంతేకాదు క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. ఇది కల్యాణ్ రామ్ కెరీర్‌లోనే భారీ మొత్తం కావడం విశేషం. బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రామ్‌తోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందన్న వార్త ఇప్పుడు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తోంది. సోహైల్ ఖాన్, సయీ మంజ్రేకర్, శ్రీకాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# అన్ని వయసులవారికీ కనెక్టయ్యే కాన్సెప్ట్

'ప్రతి మనిషి జీవితంలో జరిగే కథ ఇది. ఈ సినిమాలోని చాలా సీన్స్ నా జీవితంలో జరిగినవే. ఓ కుటుంబంలా అందరం కష్టపడి ఈ సినిమాకు పనిచేశాం. కథను నమ్మి డబ్బు పెట్టిన నిర్మాతలకు సెల్యూట్ చెయ్యాలి. దర్శకుడు శివ సినిమాను అద్భుతంగా మలిచాడు.' అని నటుడు అజయ్‌ఘోష్ అన్నారు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'మ్యూజిక్‌షాప్ మూర్తి'. చాందిని చౌదరి కీలకపాత్ర పోషించింది. శివ పాలడుగు దర్శకుడు. హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మాతలుజూన్ 14న థియేటర్లలో విడుదలై విమర్శకుల ప్రశంసలందుకున్న ఈ చిత్రం ఓటీటీలో కూడా ప్రజాదరణ పొందుతున్నదని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్రబృందం మాట్లాడారు. అన్ని వయసులవారికీ కనెక్టయ్యే కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం త్వరలో మిగతా భాషల్లో కూడా రాబోతున్నదని నటి చాందినీ చౌదరి చెప్పారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన దర్శక,నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చిత్ర యూనిట్‌ను అభినందించారు





# నాకే ఎందుకిలా అయితాందిర భాయ్..

రామ్ పోతినేని, పూరీజగన్నాథ్‌ల 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం ఆగస్ట్ 15న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర అవుతున్న కొద్దీ ప్రమోషన్స్‌ని చిత్రబృందం వేగవంతం చేసింది. ఈ సినిమాకు సంబంధించిన ప్రచార చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తున్నదని, ఇప్పటివరకూ విడుదలైన రెండు పాటలు ఆడియన్స్‌ని అలరిస్తున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఈ సినిమాకు చెందిన మూడో పాటను మేకర్స్ విడుదల చేశారు.'క్యా లఫ్డా.. క్యా లఫ్డా.. క్యా లఫ్డా హే.. వై రబ్బా.. వై రబ్బా.. వై రబ్బా వై.. నాకే ఎందుకిలా అయితాందిరా భాయ్..' అంటూ సాగే ఈ పాటను శ్రీహర్ష ఈమని రాయగా, మణిశర్మ స్వరపరిచారు. ధనుంజయ్ సీపాన, సింధూజ ఆలపించారు. మోస్ట్ రొమాంటిగ్గా, ట్రెండీగా ఈ పాటను పూరీ తెరకెక్కించినట్టు పాట చూస్తే అర్థమవుతుంది. కావ్యా థాపర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సంజయ్‌దత్ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. సామ్ కె.నాయుడు, జియాని జియాన్నెలి ఛాయాగ్రహణం అందించిన ఈ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ పతాకంపై పూరీజగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మించారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com